# ఇంటింటికి తాగునీరు.. గల్లీగల్లీకి సీసీరోడ్లు

- పేదలందరికీ సంక్షేమ ఫలాలు
- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్‌పల్లిలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణారావు



ఎమ్మెల్యే కృష్ణారావు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీ నేతలు

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 5 : పదేండ్ల పాలనలో ఇంటింటికి తాగునీరు, గల్లీగల్లీకి రోడ్లు, పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌దన్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కూకట్‌పల్లి డివిజన్‌లోని మాధవరం వెంకయ్య అపార్టుమెంట్ వాసులను కలివారు. శ్రీశ్రీనగర్ కాలనీలలో ఉప్పెర సంఘం మూసాపేట, శక్తినగర్, జనతానగర్, మైస్టిక్స్ హిల్స్ లలో ఆత్మీయ సమావేశాలలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్,మంత్రి కేటీఆర్‌ల సమకారంతో కూకట్‌పల్లి నియోజకవర్గాన్ని కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేశానన్నారు. రిజర్వాయర్లతో తాగునీటి సమస్యలు పరిష్కరించారని.. ఆహ్లాదకరంగా పార్కులు, క్రీడా ప్రాంగణాలు, ఇండోర్ స్టేడియాలు, కమ్యూనిటీ హాళ్లను అందుబాటులోకి తెచ్చానన్నారు. పురాతన కాలంనాటి రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి పైప్‌లైన్ వ్యవస్థలను ఆధునీకరించినట్లు తెలిపారు.

**పేదలందరికీ సంక్షేమ ఫలాలు..**

దేశంలో ఎక్కడా లేని విధంగా పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దన్నారు. కల్యాణలక్ష్మి, షాదీముబరాక్, దళితబంధు, ఆసరా పింఛన్లు, సీఎం రిలీఫ్ ఫండ్ లాంటి పథకాలతో పేదలకు ప్రభుత్వ ఆసరాగా నిలుస్తుందన్నారు. ఓవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమంతో ఆదర్శపాలన కొనసాగుతుందన్నారు. గత పదేండ్ల కాలంలో నగరంలో నివసిస్తున్న ప్రజలందరిరీ కంటికి రెప్పలా కాపాడుకుంటూ వారందరి అభ్యున్నతి కోసం పనిచేస్తున్నట్లు తెలిపారు. కూకట్‌పల్లి వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన ప్రజలు కలిసిమెలిసి జీవిస్తున్నారని.. ఇదే వాతావరణం కొనసాగించాలంటే సీఎం కేసీఆర్‌ను మరోసారి గెలిపించుకోవాలని కోరారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేయాలి కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొటర్లు పగుడాల బాబూరావు, శ్రవణ్‌కుమార్, డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్, బీఆర్‌ఎస్ పార్టీ నేతలున్నారు.

**అందరి సంక్షేమం బీఆర్‌ఎస్‌తోనే సాధ్యం**

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 5 : తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి బీఆర్‌ఎస్‌తోనే సాధ్యమని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఆదివారం క్యాంపు కార్యాలయంలో మూసాపేట, అల్లాపూర్, ఫతేనగర్, కూకట్‌పల్లి ప్రాంతాలకు చెందిన 350 మంది యువకులు, మహిళలు బీఆర్‌ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పదేండ్ల సీఎం కేసీఆర్ పాలనలో ప్రజలందరూ సుభిక్షంగా ఉన్నారని రాష్ట్రాభివృద్ధితో పాటు పేదలకు సంక్షేమ ఫలాలు అందాయన్నారు. సుపరిపాలన కారణంగానే ఆయా కాలనీలు, బస్తీలకు చెందిన ప్రజలు స్వచ్ఛందంగా బీఆర్‌ఎస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ నేతలున్నారు.

## ఈ నెల 18న కార్తిక దీపారాదన..



కూకట్‌పల్లి నగర బ్రాహ్మణ సంఘాల సమైక్య ఆధ్వర్యంలో ఈనెల 18న నిర్వహించనున్న కార్తిక దీపారాదన గోడ పత్రికను మాజీ కార్పొరేటర్ కాండూరి నరేంద్రాచార్య, సుబ్బారావు, శేషగిరి గోపాల్‌రావు, రామారావు, వాయునందం, కోదండరామయ్యలు ఆవిష్కరించారు. కూకట్‌పల్లి ఎన్ఎఎన్ఆర్ గార్డెన్‌లో జరుగనున్న ఈ కార్యక్రమానికి భక్తులందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.

– కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 5



కూకట్‌పల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో
కార్పొరేటర్ సత్యనారాయణ, బీఆర్‌ఎస్ నేతలు



బాలాజీనగర్‌లో ఎన్నికల ప్రచారంలో
మాజీ కార్పొరేటర్ బాబూరావు, బీఆర్‌ఎస్ పార్టీ నేతలు

# అభివృద్ధిని కొనసాగిద్దాం..

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 5 : అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి అభివృద్ధిని కొనసాగించాలని కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ అన్నారు. ఆదివారం కూకట్‌పల్లి గ్రామంలోని వెంకట్రావ్‌నగర్, రామయ్యనగర్ కాలనీలలో కార్పొరేటర్ ఇంటింటిరి తిరుగుతూ ప్రచారం చేశారు. కార్యక్రమంలో వాసుదేవరావు, సంతోష్, ప్రభాకర్, బీఆర్‌ఎస్ పార్టీ నేతలున్నారు.

**● ఎమ్మెల్యేగా కృష్ణారావు హ్యాట్రిక్ విజయం ఖాయం..**

కూకట్‌పల్లి ఎమ్మెల్యేగా మాధవరం కృష్ణారావు హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని మాజీ కార్పొరేటర్ బాబూరావు అన్నారు. బాలాజీనగర్ డివిజన్ పరిధిలో బీఆర్‌ఎస్ గెలుపు కోసం ఇంటింటికి ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ నేతలు పాతూరి గోపి, ఉపేందర్‌రెడ్డి, లక్ష్మిరాజ్యం తదితరులున్నారు.

**● కాంగ్రెస్, బీజేపీలను నమ్మొద్దు..**

బాలానగర్: కాంగ్రెస్ బీజేపీలను నమ్మొద్దని ఫతేనగర్ కార్పొరేటర్ ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్ అన్నారు. ఆదివారం ఫతేనగర్ డివిజన్ పరిధిలోని శివాలయం రోడ్డు, సమతానగర్‌లలో ఇంటింటి ఎన్నికల ప్రచారం చేశారు. కార్యక్రమంలో కంచి భిక్షపతి, తిరుపతి, సుదర్శన్‌రెడ్డి, సురేశ్ నాయుడు, కన్నయ్య, సుధాకర్‌రెడ్డి, రాజేందర్, నర్సింహులు, జగన్‌మోహన్‌రావు, భాస్కర్‌రావు, నర్సింహ, వెంకటేశ్, విజయ్, వినోద్, యాదగిరి, రంగారెడ్డి పాల్గొన్నారు.

**● బాలానగర్‌లో..**

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బాలానగర్ డివిజన్‌లో కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి ప్రజలను కోరారు. ఇంటింటి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇందిరానగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మందడి సుధాకర్‌రెడ్డి, ఇందిరానగర్ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**● ఓల్డ్‌బోయిన్‌పల్లిలో ..**

కాంగ్రెస్, బీజేపీ పార్టీలను నమ్ముకుంటే అభివృద్ధి శూన్యమని ఓల్డ్‌బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ అన్నారు. ఆదివారం ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్ పరిధిలోని విహారి రెసిడెన్సీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో విహారి అపార్ట్‌మెంట్ రెసిడెన్సీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**● బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి..**

అల్లాపూర్: బీఆర్‌ఎస్‌పార్టీతోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యమని అల్లాపూర్ కార్పొరేటర్ సబీహా బేగం అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గెలుపుకోసం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని రాజీవ్‌గాంధీనగర్‌లో పార్టీశ్రేణులతో కలిసి కార్పొరేటర్ ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు.



బీఆర్‌ఎస్ శ్రేణులతో కలిసి సమతానగర్‌లో ఇంటింటి ఎన్నికల ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ సతీశ్‌గౌడ్



ఇందిరానగర్‌లో బీఆర్‌ఎస్ శ్రేణులతో కలిసి ఇంటింటి ఎన్నికల ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి



విహారి అపార్ట్‌మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో సమావేశమైన కార్పొరేటర్ నర్సింహయాదవ్



అల్లాపూర్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ సబీహాబేగం

# ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య

**'మన ఊరు.. మనబడి'లో మెరుగైన సౌకర్యాలు**
**ఎమ్మెల్యే సొంత ఖర్చులతో విద్యార్థులకు కిట్ల పంపిణీ**



మూసాపేటలోని
ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 5 : ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యను అందించేందుకు ప్రభుత్వం విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టింది. కేజీ టూ పీజీ వరకు పేద విద్యార్థులకు ఉచితంగా నాణ్యమైన విద్యను అందించాలన్న లక్ష్యంతో సీఎం కేసీఆర్.. ప్రభుత్వ పాఠశాలల వ్యవస్థలను బలోపేతం చేయడంతో పాటు గురుకుల పాఠశాలలను నిర్మించి పేద విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తున్నారు.

**'మన ఊరు.. మనబడి'లో సకల సౌకర్యాలు..**

కూకట్‌పల్లి, బాలానగర్ మండలాలలో ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు కలిపి 64 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా.. కూకట్‌పల్లిలో 36, బాలానగర్‌లో 28 పాఠశాలలున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించే దిశగా ప్రభుత్వం మనఊరు.. మనబడి కార్యక్రమాన్ని చేపట్టారు. మొదటి విడతలో రెండు మండలాలలో కలిపి 21 పాఠశాలలను ఎంపిక చేశారు. కూకట్‌పల్లి మండలంలో 12, బాలానగర్ మండలంలో 9 ఉన్నాయి. దీనికి గాను రూ.2.87 కోట్ల నిధులను (కూకట్‌పల్లి మండలం రూ.2.23 కోట్లు, బాలానగర్ మండలం రూ.64 లక్షలు) కేటాయించారు. మనఊరు.. మనబడిలో భాగంగా 12 రకాల పనులు.. మూత్రశాలలు, విద్యుత్ సౌకర్యం, తాగునీరు, పిల్లలకు బెంచిలు, ఉపాధ్యాయులు కుర్చీలతో కూడిన ఫర్నీచర్, పాఠశాల భవనానికి రంగులు, మరమ్మతులు, బోర్డుల ఏర్పాటు, ప్రహరీ నిర్మాణం, వంట గదులకు షెడ్డులు, అదనపు తరగతి గదుల నిర్మాణం, మధ్యాహ్న భోజన గదులను నిర్మించే పనులను చేపట్టారు.

- ప్రభుత్వ పాఠశాలలో సన్నబియ్యంతో మధ్యాహ్నం భోజనంతో పాటు ఇటీవలే సీఎం కేసీఆర్ బ్రేక్‌ఫాస్ట్‌ను అందించడంతో విద్యార్థులు ఆకలి లేని చదువులను అందిస్తున్నారు.
- బాలాజీనగర్ డివిజన్‌లోని సైబర్‌సిటీ పక్కన ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల కోసం ఎకరం, బాలుర ఉన్నత పాఠశాల కోసం మరో ఎకరం స్థలాన్ని కేటాయించారు.
- కేపీహెచ్‌బీ కాలనీలో స్థానిక కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు కోటి రూపాయల విరాళాన్ని ప్రకటించగా.. కాలనీ 3వ ఫేజ్‌లో ఎన్‌టీఆర్ ఉన్నత పాఠశాలను నిర్మించారు.
- ఎమ్మెల్యే కృష్ణారావు సొంత ఖర్చుతో పాటు దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో ఫ్యాన్లు, బెంచీలు, మూత్రశాలల నిర్మాణ పనులను చేయించారు.

**విద్యార్థులకు పాఠశాల కిట్లు..**

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సొంత ఖర్చులతో ప్రతియేటా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 11 వేల మంది విద్యార్థులకు పాఠశాల కిట్లను అందిస్తున్నారు. అలాగే పదో తరగతిలో 10/10 జీపీఏ పాయింట్లు సాధించిన విద్యార్థులకు ట్యాబ్‌లను అందించారు.

**సొంత ఖర్చుతో రెండు పాఠశాల భవనాలు..**

కూకట్‌పల్లికి చెందిన ఎమ్మెల్సీ కుర్మయ్యగారి నవీన్ కుమార్ 2 ప్రభుత్వ పాఠశాల భవనాలను సొంత ఖర్చులతో నిర్మించారు. కూకట్‌పల్లి రాజీవ్‌గాంధీనగర్‌లో తాత మాధవరం రాంచందర్‌రావు జ్ఞాపకార్థం రూ.90 లక్షలతో పాఠశాల భవనాన్ని నిర్మించగా ఆ పాఠశాలలో 210 మంది విద్యార్థులు చదువుతున్నారు. అలాగే కూకట్‌పల్లిలో అమ్మమ్మ మాధవరం సుశీలమ్మ జ్ఞాపకార్థం మరో కోటి రూపాలయను వెచ్చించి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు భవనాన్ని నిర్మించారు.


**PUBLIC NOTICE**
**TO WHOM SOEVER IT MAY CONCERN**

Under instructions from our client Sri. Ramesh Inturi, S/o.Kondaiah, Managing partner, M/s Raja Developers & Builders, Hyderabad, Telangana. He has purchased land situated at Ameenpur, Sangareddy under the sale deed dated 15.04.2021 under Doc.No.16904/2021, SRO Sangareddy. In that connection our client have obtained a certified copy of the link document under doc.no.2361/ 1991, SRO-Sangareddy, dated 16.07.1991. While our client carrying the said document along with him and travelling from Ameenpur to JNTU on 11.10.2023 he lost the said document under Ameenpur P.S limits at Sangareddy District, Telangana State. Inspite of the best efforts of our client, he could not trace it. So, he gave report to SHO Ameenpur P.S through Mee Seva on 04.11.2023. Therefore if any person traces the same, the same may be handed over to the following address: Ramesh Inturi, S/o.Kondaiah, Plot no.115, Inturi Chambers, Flat no.201, 6th Phase, KPHB Colony, Hyderabad, Telangana, Mobile no.7995757585.

Hyderabad,
Date: 05/11/2023

**Sd/- KVGM.KRISHNA RAO**
**M/S KVGMS LEX TERRAE,**
MIG-II- 104, 9TH PHASE KPHB COLONY
HYDERABAD, TELANGANA-500085